విశాలాంధ్ర కృష్ణా జిల్లా

వేసవి శిక్షణా తరగతులు

విశాలాంధ్ర-గుడివాడ : స్థానిక రాజేంద్రనగర్‌లోని గ్రంథాలయ శాఖ అధ్వర్యంలో వేసవి విజ్ఞాన శిక్షణా తరగతులు కొనసాగుతున్నాయి. గురువారం యార్లగడ్డ సరోనిదేవి, సాహితి స్రవంతి నిర్వహుకుడు లంకా సురేంద్రలు విద్యార్థులకు తల్లిదండ్రులను గురువులను గౌరవించాలన్నారు. అనతరం పలు కథలపై శిక్షణ నిచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ నిర్వహురాలు పి.శాంతి, సిబ్బంది పాల్గొన్నారు.

9న కనక విజయలక్ష్మి సంస్మరణ సభ

విశాలాంధ్ర-కూచిపూడి : కార్మిక నేత, కమ్యూనిస్టు నాయకులు కామ్రేడ్ రావూరి అజయ్ కుమార్ సతీమణి, సిపిఎం సానుభూతిపరురాలు కనక విజయలక్ష్మి సంస్మరణ సభ ఈనెల 9వ తేదీన మొవ్వ మండలం చినముత్తేవి గ్రామంలో మధ్యాహ్నం మూడు గంటలకు సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు ఆ పార్టీ జిల్లా నాయకులు శీలం నారాయణరావుగురువారం తెలిపారు. ఆమె భారత కాలమాన ప్రకారం ఈ నెల రెండవ తారీఖున అమెరికాలో మృతి చెందిన సంగతి విధితమే!!ఈ సంస్మరణ సభకు సిపిఎం పార్టీ రాష్ట్ర, జిల్లా నాయకులు నాయకులు హాజరవుతున్నారు కావున ఆమె కుటుంబ సభ్యులు,బంధువులు, కార్యకర్తలు అభిమానులు తప్పకుండా హాజరై సంస్మరణ సభను జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు.

పర్యావరణ దినోత్సవం

విశాలాంధ్ర-కూచిపూడి : పర్యావరణ పరిరక్షణ దినోత్సవం సందర్భంగా గురువారంమొవ్వ క్షేత్రయ్య ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ మరియు అధ్యాపకులు మొక్కలు నాటి కళాశాలలో పచ్చదనాన్ని పెంపొందింప చేసేందుకు చర్యలు చేపట్టారు. ఈ సందర్భంగా జూనియర్ కళాశాల ప్రధానాచార్యులు కే. ఏ .వి. ఎస్ .వి .ప్రసాదశాస్త్రిమాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ కోసం మొక్కలనుపెంపొందింపజేసి కలుషిత వాతావరణం లేనిఆరోగ్యకరమైన ప్రాంగణంగా కళాశాలను తీర్చిదిద్దుకొందామని ఇది కోసం విద్యార్థులతో పాటు అధ్యాపకులు సైతం తమ వంతు సహకారాన్ని అందించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ప్రసాద శాస్త్రి తో పాటుఅధ్యాపకులు కే మహేష్ (ఇంగ్లీష్), టి శ్రీనివాస్ (అర్థశాస్త్రం), డి. సుధాకరరావు (తెలుగు), హెచ్ మాధవి లత (ఫిజిక్స్), ఎస్ నాగేశ్వరరావు (కామర్స్) బి గౌరమ్మ (వృత్తివిద్యా కోర్స్), పి టి ఏ సూర్యకుమారి (జువాలజీ), గ్రంథాలయ అధికారి వి. సర్వారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కొనకళ్లను కలసిన కుమార్ రాజా

విశాలాంధ్ర-పెదపారుపూడి : తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షులు, మాజీ ఎంపీ కొనకళ్ళ నారాయణను, ఆ పార్టీ కార్యనిర్వహణ రాష్ట్ర కార్యదర్శి కొన కళ్ళ బుల్లియలను టిడిపి పామర్రు నియోజకవర్గ ఎమ్మెల్యేగా గెలిచిన వర్ల కుమార్ రాజా మచిలీపట్నం లోని కొనకళ్ళ గృహములో మర్యాదపూర్వకంగా కలిసి పుష్ప గుచ్ఛాలతో, శాలువాలతో ఒకరికొకరు సత్కరించుకుని అభినందనలు తెలుపుకున్నట్లు ఆ పార్టీ ఆర్గనైజింగ్ జిల్లా కార్యదర్శి చాట్ల రమేష్ ఒక ప్రకటనలో గురువారం తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు పాల్గొన్నారు.

కెయూ బీ ఫార్మసీ పరీక్షా ఫలితాలు విడుదల

విశాలాంధ్ర బ్యూరో, మచిలీపట్నం : కృష్ణా విశ్వవిద్యాలయం బీ ఫార్మసీ ఎనిమిదవ సెమిస్టర్ పరీక్షల ఫలితాల ను ఉపకులపతి ఆచార్య జి జ్ఞానమణి గురువారం విడుదల చేసారు. విశ్వవిద్యాలయం, అనుబంధ కళాశాల ల్లో 207 మంది రెగ్యులర్ విద్యార్థులు పరీక్షలకు హాజరు కాగా 178 మంది ఉత్తీర్ణులు కావడం తో 85.99 ఉత్తీర్ణత శాతం నమోదు అయ్యింది. అలాగే 19 మంది సప్లమెంటరీ విద్యార్థులు పరీక్షలు కు హాజరు కాగా 68.42 ఉత్తీర్ణత శాతం సాధించారు. ఈ సందర్భముగా ఉపకులపతి ఆచార్య జి జ్ఞానమణి , రిజిస్ట్రార్ ఆచార్య కె శోభన్ బాబు విశ్వవిద్యాలయ పరీక్షల విభాగం అధికారులు, సిబ్బందిని అభినందించారు. ఈ కార్యక్రమంలో పరీక్షల నియంత్రణ అధికారి డా కిరణ్ కుమార్, పరీక్షల విభాగం సిబ్బంది పాల్గొన్నారు.

మీన్స్ మెరిట్ స్కాలర్‌షిప్‌కు ముగ్గురు విద్యార్థులు

విశాలాంధ్ర-కూచిపూడి : మొవ్వ మండలంలో రెండు ఉన్నత పాఠశాలల్లో ముగ్గురు విద్యార్థులు నేషనల్ మీన్స్ మెరిట్స్ స్కాలర్షిప్ (ఎన్.ఎం.ఎం.ఎస్) కు ఎంపికైనారు. వీరికి 2024-25 విద్యాసంవత్సరం లో 9వ తరగతి నుంచి వరుసగా నాలుగు సంవత్సరాలు ఉపకార వేతనాలను కేంద్ర ప్రభుత్వం అందజేస్తుంది. 2023-24 విద్యా సంవత్సరంలో ఎనిమిదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు ఈ మెరిట్ స్కాలర్షిప్ లభించింది. వీటిల్లో కూచిపూడిలోని శ్రీ సిద్ధేంద్ర జిల్లా పరిషత్ ఓరియంటల్ హైస్కూల్ విద్యార్థిని శీలం లిల్లిమ్మ(ఎస్టి) ఎంపికైనట్లు హెచ్ఎం నెమ్మాని శేష సాయికుమార్ గురువారం తెలిపారు. మొవ్వ శ్రీ మండవ కనకయ్య జిల్లా పరిషత్ హై స్కూల్ నుంచి చలమలశెట్టి తేజ భవాని శ్రీ మోహన్ సాయి,(102 మార్కులు), దర్శివర్షిని (88 మార్కులు) సాధించి ఎన్ఎంఎంఎస్ ఎంపికేనట్లు ఆ పాఠశాల ఇన్చార్జి ప్రధాన ఉపాధ్యాయురాలు సూర్యదేవర శ్రీదేవి తెలిపారు.

ఎమ్మెల్యే వర్లకి అభినందనలు

విశాలాంధ్ర-పమిడిముక్కల: సార్వత్రిక ఎన్నికల్లో పామర్రు నియోజకవర్గ కూటమి ఎమ్మెల్యేగా వర్ల కుమార రాజా కు అభినందనలు వెల్లువెత్తుతున్నాయి. గురువారం తెలుగు తమ్ముళ్లు పార్టీ నాయకులు, కార్యకర్తలు అభిమానులు ర్యాలీ నిర్వహించి అభినందనలు తెలిపారు. ఎమ్మెల్యే వర్ల తో కరాచలనం చేసి పుష్పగుచ్ఛాలు అందజేశారు. ఈ సందర్భంగా వర్ల మాట్లాడుతూ తన పై ఎంతో నమ్మకం ఉంచి గెలిపించిన ప్రజలకు మంచి పాలన అందజేస్తామన్నారు. ముఖ్య మంత్రి చంద్రబాబు ఆధ్వర్యంలో రాష్ట్రం అన్ని విధానాల అభివృద్ధి చేస్తారని అన్నారు.పెద్ద సంఖ్య లో మోటారు సైకిల్ ర్యాలీ గా వచ్చి అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల తెదేపా నాయకులు జనసేన నాయకులు కార్యకర్తలు అభిమానులు మహిళలు పాల్గొన్నారు.

CHANGE OF NAME

I, **Bibi Ayasha** (Old Name), W/o. Mohammad Anwar Basha, R/o. D.No. 1/542-18-C, Rajiv Nagar, Gudivada - 521 301, Krishna Dist., A.P. I, declare that **I**, have changed my name As **MOHAMMAD BIBI AYESHA** (New Name). Here after my name is known and called as **MOHAMMAD BIBI AYESHA.**

పేద ప్రజల ఆపద్బాంధవుడు చంద్ర రాజేశ్వరరావు

విశాలాంధ్ర-చల్లపల్లి : పేదప్రజల ఆపద్బాంధవుడు చంద్ర రాజేశ్వరరావు అని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు హను మానుల సురేంద్రనాధ్ బెనర్జీ కొనిఅడియారు. సిఆర్ 110వ జయంతి సందర్భంగా స్థానిక చంద్ర రాజేశ్వరరావు వికాస కేంద్రంలో అయన జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా పాల్గొన్న సురేంద్ర నాథ్ బెనర్జీ మాట్లాడుతూ సంపన్న కుటుంబంలో పుట్టి సాదా సీదా జీవితం గడిపిన రాజేశ్వరరావు రైతాంగానికి, పేద ప్రజలకు ఆపద్బాంధవుడిలా సేవలందించారన్నారు. ఆంధ్ర రాష్టంలోనేకాకుండా దేశ నలుమూలల ప్రజల ఆదరాభిమానాలు చూరగొన్నారన్నారు. అంతటి మహోన్నతమైన వ్యక్తి ఈప్రాంతం వాడు కావడం ఈప్రాంత ప్రజల అదృష్టం అన్నారు. భారత కమ్యూనిస్టు పార్టీ జాతీయ నాయకుడిగా ఈ ప్రాంత పేరు ప్రఖ్యాతాలను దేశ నలుమూలల చాటి చెప్పారన్నారు. దున్నేవాడికే భూమి నినాదంతో అనేకమంది పేద ప్రజలకు భూములు సాధించడంలో ముఖ్య భూమిక పోషించరన్నారు. దివి సీమ ప్రాంతంలో జరిగిన అనేక భూ పోరాటాలకు ఆధ్యుడు చంద్ర రాజేశ్వరరావు అని కొనియాడారు. ఆయన స్మారకార్ధం చల్లపల్లిలో సి.ఆర్.ట్రస్ట్ ఏర్పాటు చేసి తద్వారా పేద ప్రజలకు అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. తోలుత రాజేశ్వరరావు చిత్రపటానికి ఆయన మనుమడు పరుచూరి రామ కోటేశ్వరరావు(రాము) పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా కార్యదర్శి గుత్తికొండ రామరావు, సీపీఐ నాయకులు మల్లుపెద్ది బోసు, కొర్రపాటి ముఖర్జీ, కొదాటి నాగయ్య,సిద్దాబత్తుల వాసు, మహిళా సమాఖ్య జిల్లా కార్యదర్శి మల్లుపెద్ది రత్న కుమారి, కంఠంనేని జోత్స్నా దేవిలు పాల్గొన్నారు.

పడకేసిన పారిశుధ్యం !

వేతనాలు అందక రోడ్డు ఎక్కిన కార్మికులు

పంచాయతీ లాగుడు రిక్షాలు

విశాలాంధ్ర-అవనిగడ్డ : అవనిగడ్డలో పారిశుధ్యం పూర్తి స్థాయిలో పడకేసింది. ఎక్కడ చెత్త అక్కడే పేరుకుపోవడంతో సీజనల్ వ్యాదులు ప్రబలి దయేరియా వ్యాపిస్తుందేమోనని గ్రామస్థులు బయాందోళనకు గురౌతున్నారు. మేజర్ పంచాయతీ అయిన అవనిగడ్డ పంచాయతీలో కాంట్రాక్ట్‌పై పనిచేస్తున్న పారిశుద్ధ్య కార్మికులకు నెల వారి గౌరవ వేతనం తీసుకుంటున్న గ్రీన్ అంబాసిడార్‌లకు జీతభత్యముల చెల్లింపులు గత కొన్ని నెలలుగా అందకపోవడంతో గురువారం పంచాయితీ కార్మికులు పారిశుధ్యం తొలగించడం మానేశారు. పంచాయితీ కాంట్రాక్ట్ పారిశుద్ధ్య కార్మికులు 35 మంది ఉండగా వారికి గత ఫిబ్రవరి నుండి బకాయిలో చెల్లించవలసి ఉండగా ఫిబ్రవరి , మార్చి నెలలకు పాత కాంట్రాక్ట్ ప్రకారం ఒకొక్కరికి 1,32,000 రూ॥ ఇవ్వాల్సి ఉంది. ఏప్రిల్, మే నెలలకు కొత్త కాంట్రాక్ట్ ప్రకారం ఒకొక్కరికి 1,36,000 రూ॥ చొప్పున కాంట్రాక్ట్ చెల్లించకపోవడంతో కార్మికులు దుమ్మా కొట్టారు. అలాగే తడి, పొడి చెత్తను ఇంటింటికి తిరిగి సేకరించి సంపద కేంద్రాలకు తరలించడానికి 25 మంది గ్రీన్ అంబాసిడర్‌లు ఉండగా వీరిలో 11 మంది అవనిగడ్డ నివాసితులు కాగా మరో 14 మంది బాపట్ల జిల్లా రేపల్లె నుండి వచ్చే వారు ఉన్నారు. అవనిగడ్డ కార్మికులకు గత సంవత్సర కాలంగా జీతాలు చెల్లించడం లేదు. వీరికి ఒకొక్కరికి నెలకి 6 వేల రూపాయలు ఇస్తామని ఒప్పందం ప్రకారం తీసుకున్నారు. రేపల్లె నుండి వచ్చే కార్మికులకు కొంత మొత్తం విడుతల వారిగా ఇచ్చారు. దీంతో కుటుంబ పోషణ భారంగా మారిందని వాపోతున్నారు. అధికారులను అడిగితే అదిగో ఇస్తాం.....ఇదిగో ఇస్తాం అని కాలాయాపన చేస్తున్నారే తప్ప జీతాలు మాత్రం చెల్లించడం లేదని అంబాసిడర్‌లు వాపోయారు. గతంలో పంచాయితీ కాంట్రాక్ట్ కార్మికులకు వేతనాలు చెల్లించకపోవడంతో గ్రామంలో భిక్షాటనలు చేసిన సంఘటనలు ఉన్నాయి. పంచాయతీ పాలక వర్గం అధికారులు స్పందించి కార్మికులకు వేతన బకాయిలు చెల్లింపునకు తగు చర్యలు తీసుకోకుంటే ఉద్యమ బాట పట్టే అవకాశం ఉందని కార్మికులు హెచ్చరిస్తున్నారు. ఈ సంఘటనపై పంచాయితీ కార్యదర్శి తోట శ్రీనివాసరావు వివరణ కోరగా శుక్ర, శని వారాలలో కార్మికుల వేతనాలు చెల్లిస్తామని చెప్పారు.

బీజేపీ నేతలను కలిసిన ఎంపీ బాలశౌరి

విశాలాంధ్ర బ్యూరో, మచిలీపట్నం : కృష్ణాజిల్లా మచిలీపట్నం పార్లమెంట్ సభ్యునిగా భారీ మెజార్టీతో విజయం సాధించిన వల్లభనేని బాలశౌరి గురువారం ఢిల్లీలో బిజెపి పెద్దల్ని మర్యాదపూర్వకంగా కలిశారు గత ఎన్డీఏ ప్రభుత్వంలో లోక్సభ స్పీకర్గా పనిచేసిన ఓం బిర్లా .మాజీ కేంద్రమంత్రి నితిన్ గట్కరిని కలిసి శుభాకాంక్షలు తెలిపారు మచిలీపట్నం పార్లమెంట్ అభివృద్ధికి సహకరించ సహకారం అందించాలని వారిని కోరారు.

సీఆర్‌ను నేటితరం ఆదర్శంగా తీసుకోవాలి

విశాలాంధ్ర-మచిలీపట్నం : ఉక్కుమనిషిలాంటి చంద్ర రాజేశ్వరరావు జయంతి జరుపుకోవడం నేటితరం నాయకులు అదృష్టంగా భావించి, ఆయన చేసిన పోరాటాలను నేటితరం ఆదర్శంగా తీసుకోవాలని సీపీఐ నాయకులు మోదుమూడి రామారావు అన్నారు. స్థానిక సీపీఐ కార్యాలయంలో గురువారం చంద్ర రాజేశ్వరరావు 110వ జయంతి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజేశ్వరరావు దేశంలో తొలిసారిగా వ్యవసాయ కార్మిక సంఘాలను స్థాపించిన మహోన్నత వ్యక్తిని ఆయన కొనియాడారు. వ్యవసాయ కార్మిక సంఘం కోసం ఆయన జీవితాంతం కృషి చేసిన మహనీయుడని ఆయన తెలిపారు. భూ సంస్కరణల కోసం ఆయన అనేక పోరాటాలు చేసి ప్రజల్లో చైతన్య తెచ్చారని ఆయన అన్నారు. కమ్యూనిస్టు పార్టీ నిర్మాణంలో ఆయన చేసిన కృషి ఇప్పటి నాయకులు గుర్తుంచుకోవాలని ఆయన తెలిపారు. ఆయన చేసిన భూ పోరాటాలలో ప్రధానమైనది చల్లపల్లి జమిందార్ మిగులు భూములు పేద ప్రజలకు పంచే విషయంలో ఆయన అమోఘమైన పోరాటాలు చేశారని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. దున్నేవాడికే భూమి నినాదంతో అనేక మంది పేద ప్రజలకు భూములు సాధించడంలో ముఖ్య భూమిక పోషించరన్నారు. దివి సీమ ప్రాంతంలో జరిగిన అనేక భూ పోరాటాలకు ఆధ్యుడు చంద్ర రాజేశ్వరరావు అని కొనియాడారు. తొలుత చంద్ర రాజేశ్వరరావు చిత్రపటానికి దేవాభక్తుల నిర్మల పూలమాలవేసి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమం లో మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు యర్రంశెట్టి ఈశ్వరరావు మహిళా సమాఖ్య నాయకురాలు ఓడుగు రత్నకుమారి, సీపీఐ నాయకులు మోదుమూడి నాగరాజు, తురక లక్ష్మయ్య, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

గ్రంథాలయాల్లో ఆటల పోటీలు

విశాలాంధ్ర-కూచిపూడి : కృష్ణాజిల్లా గ్రంథాలయ సంస్థ ఆధ్వర్యంలో శాఖా గ్రంథాలయాలలో సార్వత్రిక ఎన్నికల అనంతరంగత నెల మూడో వారం నుంచి కొనసాగుతున్న వేసవిశిక్షణ తరగతులును విద్యార్థులు సద్వినియోగం చేసుకుంటున్నారు. దీనిలో భాగంగా మొవ్వ తృతీయ శ్రేణి శాఖ గ్రంథాలయంలో గ్రంథాలయ పాలకురాలు తూములూరి కృష్ణకుమారి ఆధ్వర్యంలో అటు చదువులతో పాటు, ఆటలు, బొమ్మలు తయారీ, చిత్రలేఖనం లాంటి శిక్షణా కార్యక్రమాలు కొనసాగుతున్నాయి. ఈ శిక్షణా తరగతుల్లో పాల్గొన్నశ్రీమండవ కనకయ్య జిల్లా పరిషత్ హై స్కూల్, హెూలీ స్పిరిట్, ఇమ్మానుయేల్ పబ్లిక్ స్కూల్ విద్యార్థులు గురువారం లెమన్ అండ్ స్పూన్ ఆటల పోటీలలో పాల్గొన్నారు. అలాగా విద్యార్థులు ప్రాజెక్ట్ వర్క్ ద్వారా ఆకర్షణీయమైన బొమ్మలను తయారు చేసి పలువురనిఆకట్టుకొన్నారు. కాగా శుక్రవారం వేసవి చెట్టున తరగతులుముగింపు వేడుకలు నిర్వహించి విజేత అయిన విద్యార్థులకు బహుమతి ప్రధాన నిర్వహిస్తామని లైబ్రేరియన్ తూములూరి కృష్ణకుమారి ప్రకటించారు.

ఎన్నికలు సమర్థవంతంగా నిర్వహించిన అధికారులకు అభినందనలు : బాలాజీ

విశాలాంధ్ర బ్యూరో మచిలీపట్నం : కృష్ణా జిల్లాలో ఏ విధమైన వాంఛనీయ సంఘటనలు జరగకుండా విజయవంతంగా సార్వత్రిక ఎన్నికలు,ఎన్నికల కౌంటింగ్ నిర్వహించిన జిల్లా కలెక్టరు మరియు కృష్ణాజిల్లా ఎస్పీకి జిల్లా ప్రజల తరఫున మచిలీపట్నం బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు లంకిశెట్టి బాలాజీ అభినందనలు తెలియజేశారు. గురువారం మచిలీపట్నంలో విలేకరులతో మాట్లాడుతూ ముందస్తు ప్రణాళికతో ఏ విధమైన అసంఘిక సంఘటనలు కి తావు లేకుండా అన్ని రాజకీయ పార్టీలను అప్రమత్తం చేస్తూ ఎన్నికల నిర్వహించడంలో కృష్ణా జిల్లా కలెక్టర్ ,కృష్ణా జిల్లా ఎస్పీ జిల్లా ప్రజల యొక్క అభిమానాన్ని పొందారని బాలాజీఅన్నారు. ఎన్నికల నిర్వహణలో సహకరించిన ఉపాధ్యాయులు,రెవెన్యూ సిబ్బంది, మున్సిపల్ పంచాయతీ సిబ్బంది, వైద్య ఆరోగ్యశాఖ, పోలీస్, బ్యాంకు అధికారులు చక్కగా వారి సహకారం అందించి ప్రజాస్వామ్యాన్ని రాజ్యాంగబద్ధంగా ఎన్నికల నిర్వహించడంలో సహకరించడం జరిగిందని బాలాజీ అన్నారు.అన్ని రాజకియా పార్టీ నాయకులు ఎన్నికల సమయంలో గానీ కౌంటింగ్ సమయంలో గానీ, ఏ విధమైన వివాదాలకు తావు లేకుండా జిల్లా అధికారులకు సహకరించడం అభినందనీయమని అన్నారు. శాంతియుతంగా జరిగిన ఎన్నికలను వాతావరణంలోనే రాబోయే రోజులలో శాంతియుత వాతావరణాన్ని కృష్ణాజిల్లాలో కొనసాగే విధంగా అన్ని రాజకియా పార్టీలు సహకరించాలని బాలాజీ విజ్ఞప్తి చేశారు. ఏ విధమైన వ్యక్తిగత దూషణలకు పరస్పర దాడులకు తావు లేకుండా జిల్లా అభివృద్ధి కోసం అందరం కలిసికట్టుగా పని చేయాలని బాలాజీ అన్నారు. ముఖ్యంగా ఈ ఎన్నికల ప్రక్రియలో ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ మీడియా మిత్రులు పూర్తి సహాయ సహకారాలు అందించి శాంతియుతంగా ఎన్నికలు జరగడానికి సహకరించినందుకు వారికి కూడా బాలాజీ ధన్యవాదాలు తెలిపారు.

పంటలకు ఊపిరి పోసిన వర్షం

విశాలాంధ-కూచిపూడి : మొవ్వ మండలంలో బుధవారం రాత్రి నుంచి గురువారం ఉదయం వరకుఉరుములు పిడుగులు,తో పాటు విస్తృతమైన గాలులతో కురిసిన వర్షం తో మెట్టపైరులకు ఊపిరి ఇచ్చింది. రోహిణి కార్తె లో భారీగా కురిసిన వర్షం15.6 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదయింది. ప్రస్తుతం మెట్టపొలాలలో సాగవుతున్న కూరగాయల తోటలు కు ఈ వర్షం మంచిదేనని పలువురు రైతులు పేర్కొంటున్నారు. అయితే ఇప్పుడిప్పుడే మొక్కపెరుగుతూ తీగలు వేస్తూన్న బీర తోటలకు కొంత ఇబ్బందికరమేనని పేర్కొంటూ రైతులు పైపుల ద్వారా నీటిని బయటకు తీసుకున్నారు. గత నెల 25వ తారీకు ప్రారంభమైన రోహిణి కార్తె లో కురుస్తున్న వర్షాలతో పలువురురైతులు వరి విత్తనాలనువెదజల్లుకోవటం ప్రారంభించారు, అలాగేకొంతమంది రైతులు వరినారుమడులు పోసుకుంటున్నారు. ఈ పరిస్థితులలో ఈ వర్షం ఎంతో ఉపయోగకరంగానే ఉంటుందని పలువురు రైతులుపేర్కొంటున్నారు. ఈ వర్షంమూలంగా రోడ్డుపై గోతులలో నీరు నిలిచి రహదారులు ఇబ్బందికరంగా మారాయి. కూచిపూడి, పెదపూడి, యద్దనపూడి, పెడసనగల్లు, భట్లపెనుమర్రు, మొవ్వ, కాజ, కారకంపాడు నుంచిపెదముత్తేవి, తదితర రహదారులపై గల గోతులు వాహనదారులకు రాకపోకలకు తీవ్ర ఇబ్బందికరంగా మారాయి.

వల్లభనేని వంశీ అనుచరుడి కారు ధ్వంసం

విశాలాంధ్ర-గన్నవరం : విజయవాడ రూరల్ మండలం ప్రసాదంపాడు కు చెందిన వైసీపీ నాయకులు మాజీ మార్కెట్ యార్డ్ కమిటీ చైర్మన్ కొమ్మా కోటేశ్వరావు (కోట్లు) కారును. బుధవారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు ధ్వంసం చేశారు. కొమ్మా కోటేశ్వరరావు (కోట్లు) అపార్మెంట్ కింద పార్కింగ్‌లో ఉన్న కారు గుర్తుతెలియని వ్యక్తులు ధ్వంసం చేశారు. రామవరప్పాడు కొమ్మా కోటేశ్వరరావు(కోట్లు) నివాసానికి చేరుకున్న విజయసాయిరెడ్డి తదితరులు చేరుకున్నారు.

మండలికి మంత్రి పదవి దక్కేనా?

విశాలాంధ్ర-అవనిగడ్డ : సామాజిక సమీకరణాల ఆధారంగా ఇవ్వనున్న మంత్రి పదవులలో అవనిగడ్డ నియోజకవర్గ కూటమి జనసేన అభ్యర్థిగా భారీ మేజారిటీతో గెలుపొందిన మండలి బుద్ధప్రసాద్‌కు చోటు దక్కనున్నట్లు సమాచారం. ప్రజా సేవకుడిగా, గాంధేయవాదిగా, తెలుగు భాషాభివృద్ధి కాముకుడిగా ప్రజాక్షేత్రంలో ప్రతినిత్యం ప్రజలకు సేవ చేస్తున్న మండలి బుద్ధప్రసాద్ 4వ సారి అవనిగడ్డ నియోజకవర్గం నుండి ఎమ్మెల్యేగా ఎన్నిక కావడంతో సామాజిక సమీకరణల్లో మండలి బుద్ధప్రసాద్ పేరు ముందుగానే ఉన్నట్లు సమాచారం. అవనిగడ్డ నియోజకవర్గంలో ఏ పార్టీ అభ్యర్థి గెలిస్తే ఆ పార్టీయే రాష్ట్రంలో అధికారం చేపట్టడం, అవనిగడ్డ అభ్యర్థికి మంత్రి పదవి రావడం జరుగుతుంది. 1970 నుండి 11 సార్లు జరిగిన ఎన్నికల్లో దివిసీమ గాంధీగా పేరొందిన దివంగత మండలి వెంకట కృష్ణారావు విద్యాశాఖామంత్రిగా ,దేవుడు మంత్రి పేరొందిన సింహాద్రి సత్యనారాయణ దేవాదాయ శాఖామంత్రిగా, సింహాద్రి సత్యనారాయణరావు 2004 లో రెండవ సారి శాసనసభ్యులుగా ఎన్నికైన మండలి బుద్ధప్రసాద్ మత్స్య పరిశ్రమ శాఖా మంత్రిగా మంత్రి పదవులు అలంకరించారు. 2024 సార్వత్రిక ఎన్నికల్లో హోరా హోరిగా జరిగిన ఎన్నికల్లో సింహాద్రి రమేష్ బాబుపై 46860 ఓట్ల మేజారిటీతో ఘన విజయం సాధించిన రోజు నుండి నియోజకవర్గ ప్రజలు కాబోయే మంత్రిగా సంబోదిస్తూ మండలి బుద్ధప్రసాద్‌ను అభినందిస్తున్నారు. కొంత మంది దేవాదాయ శాఖ అని, మరి కొంత మంది ఇరిగేషన్ అని, ఇలా రకరకాలుగా ఊహాగానాలు వస్తున్నాయి.

ప్రణవానంద స్వామి 55వ ఆరాధన

విశాలాంధ్ర - గుడివాడ : స్థానిన 30వ వార్డులోని శీ ప్రణవశ్రమంలో ప్రణవానంద స్వామి వారి 55వ ఆరాధన మహెూత్సవం గురువారం ఘనంగా నిర్వహించారు. ప్రణవశ్రమం పీఠాధిపతి శ్రీశ్రీ సైర్యానంద సరస్వతి స్వామీజీ చేతుల మీదగా స్వామివారికి అభిషేకాలు అర్చన పూజా కార్యక్రమం నిర్వహించి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆశ్రమం భక్తులు, మేనేజరు రామదేని వేణుబాబు. సభ్యులు చోడవరం శ్రీనివాస్, వీర్లంక సూరిబాబు, అమ్మిరెడ్డి శివయ్య, కోట శ్రీనివాస్‌శర్మ. నల్లారి శేషగిరిరావు తదితరులు పాల్గొన్నారు

ఎమ్మెల్యే వర్లను కలిసిన బీజేపీ నేతలు

విశాలాంధ్ర-కూచిపూడి : పామర్రు నియోజకవర్గ ఎన్డీఏ కూటమి శాసనసభ్యునిగాఅఖండ మెజార్టీతో విజయం (విక్టరీ) సాధించిన వర్ల కుమార్ రాజాను బుధవారం రాత్రి బిజెపి నాయకులు పామర్రులో కలసిఘనంగా సత్కరించారు. కృష్ణాజిల్లా బిజెపి ఓబీసీ అధ్యక్షులు డాక్టర్ పోలన అశోక్ కుమార్ శాలువాతో పూలదండలతో ఘన సత్కారం చేసి అభినందించారు. ఈయనతో పాటు కూచిపూడి కి చెందిన వెంపటి సత్యప్రసాద్, భాగవతులు ఆంజనేయులు, మేరుగు సురేష్, కిషన్, తదితరులు కలిసి అభినందించారు.. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కుమార్ రాజా మాట్లాడుతూ తన విజయానికి కృషి చేసిన నాయకులకు, యువతకు కృతజ్ఞతలు తెలిపారు. తొలుత కూచిపూడి సెంటర్లో విజయోత్సాహవేడుకలలో భాగంగా మిఠాయిలు పంపిణీ చేశారు.

ధనియాలపేటలో సంబరాలు

విశాలాంధ్ర-గుడివాడ : స్థానిక 30వ వార్డులోని ధనియాలపేట గురువారం టిడిపి ఎమ్మెల్యేగా విజయం సాధించిన వెనిగండ్ల రాము వార్డు నాయకులు శుభాకాంక్షలు తెలుపుతు కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు డాక్టర్ గోర్జి సత్యనారాయణ. రాష్ట్ర పెరిక సాధికార సభ్యులు రామదేని వేణుబాబు. ముళ్ళపూడి రమేష్‌చౌదరి. రెడ్డి షణ్ముఖం. వార్డు సభ్యులు టెక్కలి నాగరాజు. అమ్మిరెడ్డి శివయ్య. వీర్లంక సూరిబాబు. చండిక హరిబాబు. ఆంజనేయులు. దుర్గారావు. వెంకటేశ్వరరావు. లావణ్య. శారద. లీల. వార్డు సభ్యులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర
ఎన్టీఆర్ జిల్లా

సీఆర్ స్ఫూర్తితో ప్రజా పోరాటాలకు

పునరంకితం కావాలి

– చంద్ర రాజేశ్వరరావు జయంతి వేడుకల్లో జి.కోటేశ్వరరావు

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): కమ్యూనిస్టు పార్టీ అగ్రనాయకుడు, భూ పోరాట యోధుడు అమరజీవి చంద్ర రాజేశ్వరరావు స్ఫూర్తితో సీపీఐ శ్రేణులు ప్రజాపోరాటాలకు పునరంకితం కావాలని సీపీఐ నగర కార్యదర్శి జి.కోటేశ్వరరావు పిలుపునిచ్చారు. భారత కమ్యూనిస్టు పార్టీ మాజీ ప్రధాన కార్యదర్శి చంద్ర రాజేశ్వరరావు 110వ జయంతి వేడుకలను గురువారం విజయవాడ దాసరి భవన్ లో ఘనంగా నిర్వహించారు. చంద్ర రాజేశ్వరరావు చిత్రపటానికి జి.కోటేశ్వరరావు పూలమాల వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూస్వామ్య కుటుంబంలో పుట్టిన చంద్ర రాజేశ్వరరావు పేదలకు భూమి కోసం భుక్తి కోసం దేశవ్యాప్తంగా పెద్ద ఎత్తున భూపోరాలు చేశారని కొనియాడారు. ముందుగా తన భూములకు పేదలకు పంచి తర్వాత చల్లపల్లి జమిందారు మిగులు భూములు పేదలకు పంచడానికి పెద్ద ఎత్తున భూ పోరాటం సాగించారని గుర్తుచేశారు. చల్లపల్లి నుంచి మొదలుపెట్టి దేశంలోని అనేక రాష్ట్రాలలో భూపోరాటాలు సాగించి లక్షలాది మంది పేదలకు భూములు పంచడంలో కీలక భూమిక పోషించారని తెలిపారు. అదేవిధంగా విజయవాడ నగరంలో సంఘవిద్రోహశక్తులను అణచివేయడంలో, కమ్యూనిస్టు పార్టీని బలోపేతం చేయడంలో చంద్ర రాజేశ్వరరావు చేసిన కృషి చాలా గొప్పదని చెప్పారు. ఆ మహనీయుడి స్ఫూర్తితో నేటి పాలకులు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేకత విధానాలపై పోరాటాలకు కమ్యూనిస్టు శ్రేణులు సిద్ధం కావాలని కోటేశ్వరరావు కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు నార్ల వెంకటేశ్వరరావు, జమలయ్య, మూలి సాంబశివరావు, పంచదార్ల దుర్గాంబ, కొట్టు రమణరావు, అప్పరబోతు రాము, తూనం వీరయ్య, సింగరాజు సాంబశివరావు, ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శివారెడ్డి, ప్రజానాట్య మండలి నాయకులు ఆర్.పిచ్చయ్య, ఏఐవైఎఫ్ నగర నాయకులు లంకా గోవిందరాజులు, లంకే సాయి, ఎస్.మోహన్, కార్యకర్తలు పాల్గొన్నారు.

వేసవి విజ్ఞాన శిబిరం

విశాలాంధ్ర-గంపలగూడెం : గ్రంథాలయంలో వేసవిజ్ఞాన శిబిరంలో భాగంగా గురువారంనాడు విద్యార్థులకు స్వాతంత్ర్య ఉద్యమంలో పాల్గొన్న నాయకుల ఫోటో చూపిస్తూ వాళ్ళ గురించి విద్యార్థులకు వివరించారు. మహానుభావులు మరియు దేశానికి స్వాతంత్ర్య కోసం వారి జీవితాలను త్యాగం చేశారని , షిరిడీ సాయిబాబా సేవ కమిటి సభ్యులు వి. నారాయణ రావు విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో షిరిడీ సాయిబాబా కమిటీ సభ్యులు నారాయణ రావు , ప్రైవేటు ఉపాధ్యాయులు టి. నాగరాజు ,విద్యార్థులు, మరియు గ్రంథాలయ నిర్వాహకురాలు జె.శ్రీలత పాల్గొన్నారు.

ఎన్నికల నిర్వహణలో.. అధికారుల కృషి భేష్

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): జిల్లాలో సాధారణ ఎన్నికలు-2024 ప్రక్రియ సజావుగా, ప్రశాంత వాతావరణంలో నిర్వహించడంలో సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఎస్. డిల్లీరావు పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు గురువారం కలెక్టరేట్ పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో జాయింట్ కలెక్టర్ పి.సంపత్ కుమార్, విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ స్వప్నిల్ దినకర్‌పుండ్కర్, అసిస్టెంట్ కలెక్టర్ శుభం నోఖ్వాల్ తదితరులతో కలిసి రిటర్నింగ్, సహాయ రిటర్నింగ్ అధికారులతో సమావేశమయ్యారు. సీఈవో కార్యాలయానికి వివిధ ఫారాలతో అందించాల్సిన నివేదికలపై సూచనలు చేశారు. అనంతరం కలెక్టర్ డిల్లీరావు మాట్లాడుతూ మే 13న పోలింగ్, జూన్ 4న ఓట్ల లెక్కింపు ప్రక్రియతో పాటు వీటి సన్నద్ధతా కార్యకలాపాల్లో రిటర్నింగ్ , సహాయ రిటర్నింగ్, ఇతర అధికారులు, సిబ్బంది ఎంతో అంకితభావం, నిబద్దతతో వ్యవహరిస్తూ విధులు నిర్వర్తించారని ఆయన తెలిపారు. అదేవిధంగా ఎన్నికల నిర్వహణలో పాల్గొన్న జిల్లా ఎన్నికల పరిశీలకులకు ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. పోలింగ్, కౌంటింగ్ ప్రక్రియల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా సమర్థవంతంగా విధులు నిర్వర్తించిన జిల్లా పోలీస్ అధికారులను, సిబ్బందిని ఆయన అభినందించారు. పోలింగ్, ఓట్ల లెక్కింపు కార్యక్ర మాలు ప్రశాంత వాతావరణంలో ప్రజాస్వామ్య స్ఫూర్తితో నిర్వహించడంలో సహకరించిన రాజకీయ పక్షాల ప్రతినిధులు, ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులకు ధన్యవాదాలు తెలిపారు. ఎన్నికలకు సంబంధించి ఓటర్ల జాబితా రూపకల్పన దగ్గరి నుంచి ఎన్నికల ప్రక్రియ ముగిసే వరకు ప్రతి దశలో ఆయా అధికారులు, సిబ్బంది తమ బాధ్యతలు సక్రమంగా నిర్వర్తించారని కలెక్టర్ కొనియాడారు. పోస్టల్ బ్యాలెట్ ప్రక్రియ, ఈసీఐ నూతనంగా ప్రవేశపెట్టిన హోం ఓటింగ్ ప్రక్రియలో భాగస్వాములైన బృందాలకు అభినందనలు తెలిపారు. రెవెన్యూ అధికారులు, సిబ్బంది, జిల్లా అధికారులు, వివిధ విభాగాల నోడల్ అధికారులు, మైక్రో అబ్జర్వర్లు, స్క్వాడ్‌లు, సెక్టార్ అధికారులు, డేటా ఎంట్రీ ఆపరేటర్లు, డ్రైవర్లు, పారిశుద్ధ్య సిబ్బంది, జిల్లా స్థాయి నుంచి గ్రామ స్థాయి వరకూ అన్ని శాఖల అధికారులుఅభినందనలు తెలిపారు.

కలెక్టర్‌ను సత్కరించిన సర్వోదయ ట్రస్ట్:

అత్యంత పారదర్శకతతో జవాబుదారీతనంతో ప్రజాస్వామ్య స్ఫూర్తితో విజయవంతంగా ఎన్నికల ప్రక్రియను నిర్వహించిన జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఎస్.డిల్లీరావును సర్వోదయ ట్రస్ట్ ప్రతినిధులు ఘనంగా సత్కరించారు. ఓటర్ల జాబితా రూపకల్పన దగ్గరి నుంచి ఫలితాల వెల్లడి వరకు ప్రతి దశలోనూ కలెక్టర్ డిల్లీరావు ప్రశంసాపూర్వక విధులు నిర్వహించినట్లు ఈ సందర్భంగా సర్వోదయ ట్రస్టు సీనియర్ సిటిజన్స్ ఫోరం ప్రతినిధులు మోతుకూరి వెంకటేశ్వరరావు, వేమూరి బాబూరావు పేర్కొన్నారు. సమావేశంలో రిటర్నింగ్ అధికారులు బీహెచ్ భవానీ శంకర్, ఎ.రవీంద్రరావు, కె.మాధవి, జి.వెంకటేశ్వర్లు, ఇ.కిరణ్మయి తదితరులు ఉన్నారు.

16న సివిల్స్ ప్రిలిమ్స్‌కు పటిష్ట ఏర్పాట్లు

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): ఈ నెల 16న యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (యూపీఎస్సీ) నిర్వహించనున్న సివిల్ సర్వీసెస్ ప్రిలిమినరీ పరీక్ష-2024కు పటిష్ట ఏర్పాట్లు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు తెలిపారు. యూపీఎస్సీ ఈ నెల 16న దేశ వ్యాప్తంగా సివిల్స్ ప్రిలిమ్స్ నిర్వహించనున్న నేపథ్యంలో యూపీఎస్సీ అధికారులు.. పరీక్షా కేంద్రాలున్న జిల్లాల కలెక్టర్లతో గురువారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌కు జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు క్యాంపు కార్యాలయం నుంచి హాజరయ్యారు. అత్యంత ప్రతిష్టాత్మక సివిల్స్ ప్రిలిమ్స్‌ను ప్రశాంత వాతావరణంలో విజయవంతంగా నిర్వహించేందుకు క్షేత్రస్థాయిలో తీసుకోవాల్సిన చర్యలపై యూపీఎస్సీ అధికారులు మార్గనిర్దేశనం చేశారు. వీసీ అనంతరం జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు మాట్లాడుతూ రాష్ట్రంలో విశాఖపట్నం, అనంతపురం, తిరుపతితో పాటు విజయవాడలో సివిల్స్ ప్రిలిమ్స్ పరీక్ష జరగనుందని.. ఈ నేపథ్యంలో విజయవాడలో పరీక్షను విజయవంతంగా నిర్వహించేందుకు పటిష్ట ప్రణాళికతో ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. ఈ నెల 16న ఉదయం 9.30 గం. నుంచి 11.30 గం. వరకు పేపర్-1, మధ్యాహ్నం 2.30 గం. నుంచి 4.30 గం. వరకు పేపర్-2 పరీక్ష జరగనుందని.. విజయవాడలో 25 కేంద్రాల్లో 11,112 మంది అభ్యర్థులు పరీక్ష రాయనున్నట్లు తెలిపారు. పరీక్ష నిర్వహణకు రూట్ అధికారులు, సూపర్‌వైజర్లు, స్ట్రాంగ్ రూమ్ భద్రతా సిబ్బంది తదితరులను నియమించినట్లు వెల్లడించారు. రెవెన్యూ, పోలీస్, వైద్య ఆరోగ్యం, విద్యుత్, ఏపీఎస్ఆర్‌టీసీ, మునిసిపల్ తదితర శాఖల అధికారుల సమన్వయంతో పరీక్షను విజయవంతంగా నిర్వహించనున్నట్లు కలెక్టర్ డిల్లీరావు తెలిపారు. డీఆర్వో వి.శ్రీనివాసరావు తదితరులు హాజరయ్యారు.

పెన్షనర్ల సంక్షేమానికి కృషి చేయాలి

విశాలాంధ్ర, విజయవాడ (గాంధీనగర్) : రాష్ట్రం చంద్రబాబు నేతృత్వంలో ఏర్పడ నున్న నూతన ప్రభుత్వం ఉద్యోగ, పెన్షనర్లు, కార్మికుల సంక్షేమం కోసం అన్నివిధాలా కృషి చేస్తారని ఆంధ్రా పెన్షనర్ పార్టీ అధ్యక్షులు పాలంకి సుబ్బారాయన్ తెలిపారు రాష్ట్రంలో జరిగిన ఎన్నికల్లో ఎన్డీఏ కూటమి ఘన విజయం సాధించి చంద్రబాబు నాయకత్వంలో నూతన ప్రభుత్వం ఏర్పడబోతున్న సందర్భంగా గురువారం ఆయన నాయకత్వంలో ఆనందోత్సాహాల మధ్య రాష్ట్ర సెక్రటేరియట్ ఉద్యోగులతో కలిసి ఆంధ్రా పెన్షనర్స్ పార్టీ పెద్ద వేడుక నిర్వహించారు. చంద్ర బాబు నాయుడు ను అభినందిస్తూ ఉద్యోగులంతా ఒకరి నొకరు హత్తుకుంటూ అలింగనలు చేసుకోంటూ,మిఠాయిలు తినిపించుకోంటూ పంచుకున్నారు.అనంతరం ఆయన మాట్లాడుతూ ఉద్యోగులు, పెన్షనర్లు ఉద్యోగ సంఘ నాయకులందరూ తమ ఓటు హక్కుతో ప్రజావ్యతిరేక ప్రభుత్వం అయిన జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వానికి గట్టి గుణపాఠం చేప్పారన్నారు. జగన్ ప్రభుత్వం ఉద్యోగులకు వ్యతిరేకంగా ఉంది. పెన్షనర్లను పూర్తిగా మోసం చేందన్నారు. ఇటువంటి ప్రభుత్వం మరలా అధికారంలోకి రాకుండా తగిన శాస్తి చేశారన్నారు. రాబోయే రోజుల్లో ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయకత్వంలో పెన్షనర్లకు, ఉద్యోగులకు మంచి జరుగుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. అనంతరం మిగతా కార్యవర్గంతో పాటు తెలుగుదేశం పార్టీ ఆఫీసులో తెలుగుదేశం నాయకులు, మాజీ ఎమ్మెల్సీ టీడి జనార్దన్‌ను కలిసి ఘన విజయానికి, హార్దిక శుభాకాంక్షలు తెలిపి, పార్టీ విజయంలో వారి కృషి అనిర్వచనీయమైనదని ప్రశంసలు అందజేసి, దుస్సాలువతో సత్కరించారు. జనార్దన్ కూడా ఆంధ్రా పెన్షనర్స్ పార్టీ అధ్యక్షులు, కార్యవర్గం ఎన్నికల సందర్భంగా కూటమి విజయానికై చేసిన అవిరళ కృషిని ప్రశంసిస్తూ సుబ్బారాయన్ శాలువతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో సెక్రటరీ జనరల్ పెద్దన్న, కార్యదర్శి పీ.ఎస్.ఎన్ మూర్తి, ట్రెజరర్ తూము నాగభూషణం, సంయుక్త కార్యదర్శులు తోట మధు,కె.వెంకటేశ్వరరావు,ముఖ్య కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

ముగిసిన వేసవి శిక్షణా శిబిరం

విశాలాంధ్ర-కంచికచర్ల: కంచికచర్ల,శాఖా గ్రంథాలయంలో గురువారం సమ్మర్ క్యాంప్ లో డాన్స్ మాస్టర్ బిట్ర రాహుల్ కుమార్, 4 డ్రాయింగ్ మాస్టర్ సర్వేశ్వర రావు, ఎమ్.కనకారావు విద్యార్థులకు క్రాఫ్ట్ వర్క్ నేర్పినారు. పాటలు పాడించడ మయినది. ఆయుష్ డిపార్ట్ మెంట్ నుండి యోగా మాస్టర్ మేడూరి మాణిక్యాలరావు రావు విద్యార్థులకు యోగాసనాలు నేర్పి నారు.అనంతరం విద్యార్థుల చే పుస్తక పఠనం చేయించడ మయినది, చెస్, మ్యూజికల్ ఛైర్స్ ఆడించడ మయినది ఈ కార్యక్రమంలో గ్రేడ్ 2 గ్రంథాలయాధి కారి అల్లూరు రామచంద్రుడు పర్య వేక్షించారు.గత 40 రోజులు నుండి జరుగుతున్న సమ్మర్ క్యాంప్ ముగింపు సభ శుక్రవారం ఉదయం 10 గంటలకు జరుగును.40 రోజుల సమ్మర్ క్యాంప్ పోటీలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేయబడును.

సచివాలయ మహిళా ఉద్యోగి పై గొడ్డలితో దాడి

విశాలాంధ్ర-వీరులపాడు: రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి ఓడిపోవడానికి ఉద్యోగస్తులే కారణమని, ఓటు వేయలేదనే అక్కసు తో గోడ్డలితో దాడికి ప్రయత్నించిన ఘటన వీరులపాడు మండలం చెన్నారావుపాలెం గ్రామ సచివాలయం లో జరిగినది.మండల పరిధిలోని చెన్నారావుపాలెం గ్రామంలో పంచాయతీ సెక్రటరీగా పనిచేస్తున్న షేక్ జుబేదాపై అదే గ్రామానికి చెందిన విజయరావుఅనే వ్యక్తి భోజనం చేస్తున్న సచివాలయ సిబ్బందిపై పెద్దపెద్దగా అరుస్తూ భయభ్రాంతులకు గురి చేసే విధంగా ప్రవర్తిస్తూ కార్యాలయంలోకి గొడ్డలితో దాడి చేయగా ,గొడ్డలి వేటు తృటిలో తప్పి గొడ్డలి తిరగబడి మెడ మీదుగా తగిలినది.దీంతో ప్రాణాపాయం తప్పింది. ఆ సమయంలో బయటికి వెళ్లకుండా అడ్డుపడిన విజయరావును ప్రాణభయంతో బలవంతంగా అతన్ని నెట్టి బయటపడి ప్రాణాలు కాపాడుకున్నాం అని జుబేదా తెలిపారు.గొడ్డలితో దాడి చెయ్యటమే కాకుండా తన సహ ఉద్యోగినిలపై అసభ్యంగా ప్రవర్తించాడని ఆమె తెలిపినది. అనంతరం గ్రామస్తులే అడ్డుపడి కాపాడారని తెలిపారు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని సదరు వ్యక్తిని అదుపులోకి తీసుకొని పోలీస్ స్టేషన్ కు తరలించారు. గ్రామ కార్యదర్శి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై మహాలక్ష్ముడు తెలిపారు.

నేటి నుంచి ఇగ్నో పరీక్షలు ప్రారంభం

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): ఇందిరాగాంధీ జాతీయ సార్వత్రిక విశ్వవిద్యాలయం (ఇగ్నో) నిర్వహించే జూన్ 2024 టర్మ్ ఎండ్ పరీక్షలు జూన్ 7వతేదీన నుండి జులై 15వతేదీ వరకు జరుగుతాయని ఇగ్నో ప్రాంతీయ కేంద్రం సీనియర్ రీజినల్ డైరెక్టర్ డాక్టర్ డి.ఆర్.శర్మ గురువారం పేర్కొన్నారు. విజయవాడ ప్రాంతీయకేంద్రం పరిధిలో 6 పరీక్షా కేంద్రాలను విజయవాడ, గుంటూరు, నెల్లూరు, తిరుపతి, కర్నూల్, అనంతపురం లలో ఏర్పాటు చేసామన్నారు. అర్హులైన అభ్యర్థులందరికీ హాల్ టికెట్స్ ను ఇగ్నో వెబ్ సైట్ నందు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. అభ్యర్థులు హాల్ టికెట్స్ ని ఇగ్నో విశ్వవిద్యాలయపు వెబ్ సైట్ నుండి డౌన్ లోడ్ చేసుకోవచ్చన్నారు. ప్రాక్టికల్ పరీక్షలకు సంబందించి అభ్యర్థులు తమతమ అధ్యయన కేంద్రాలను థియరీ పరీక్షల అనంతరం సంప్రదించాలని శర్మ పేర్కొన్నారు. ఇతర వివరాలకు కొత్తపేటలోని హిందూ హైస్కూల్ ప్రాంగణంలో గల ఇగ్నో ప్రాంతీయ కేంద్రాన్ని స్వయంగా గాని లేదా 0866-2565253 ఫోన్ నెంబర్ ద్వారా సంప్రదించాలని పేర్కొన్నారు.

వేణుగోపాలస్వామిని దర్శించుకున్న ఎమ్మెల్యే కోలికపూడి

విశాలాంధ్ర-గంపలగూడెం : తిరువూరు శాసనసభ్యులు కొలికపూడి. శ్రీనివాసరావు గురువారం మండలంలోని నెమలి శ్రీ వేణుగోపాల స్వామివారిని దర్శించుకున్నారు. ఆలయ ప్రధాన అర్చకులు తిరునగరి. గోపాలచార్యులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం స్వామివారి ఫోటోను ,ప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల శాఖ అధ్యక్షులు రేగళ్ల. వీరారెడ్డి ,ఆలయ కమిటీ మాజీ చైర్మన్ బెల్లం. మధుసూదన్ రావు, వడ్లమూడి. రాజశేఖర్, ఆలయ సిబ్బంది ,తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.

ఎన్డీఏ గెలుపుతో పాదయాత్ర

విశాలాంధ్ర-నందిగామ: తంగిరాల సౌమ్య, కేశినేని శివనాద్, మరియు యన్ డి యే అభ్యర్థులు విజయాన్ని పురస్కరించు కుని రైతుపేట పార్టీ కార్యాలయం నుంచి పెనుగంచిప్రోలు లక్ష్మి తిరుపతమ్మ గోపయ్య స్వామి వార్ల దేవస్థానము వరకు పాదయాత్ర చేస్తున్న పుచ్చకాయల వెంకటేశ్వరరావు, కనగాల సోంబాబు, బోయపాటి రమేష్, కొర్లగుంట నరేష్ బాబు, యల మందల రామారావు, పెరుమాళ్ళ వెంకటేశ్వర రావు, దాములూరు శ్రీనివాసరావు, ఉప్పుటూరి అప్పారావు, నర్రా అప్పారావు, కొర్లగుంట ఠాగూర్, కొలనాటి ప్రవీణ్ పాదయాత్ర చేసి మొక్కు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో శాఖమూరు స్వర్ణలత, శ్రీ ఉన్నం నరసింహారావు, శ్రీ యేచూరు రాము, శ్రీ శ్రీనివాసాచారి పాల్గొన్నారు.

దుర్గాఘాట్‌లో షెడ్డుకు నల్లరంగు-అర్చకుల ఆగ్రహం

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): కృష్ణ నది తీరాన పిండ ప్రధానల సమయం లో ఎండ , వానలకు పురోహితులు ఇబ్బంది పడకుండా ఉండాలనే ఉద్దేశం తో వెల్లంపల్లి ఫౌండేషన్ ద్వారా శాశ్వత షెడ్ ను ఏర్పాటు చేశామని ఫౌండేషన్ డైరెక్టర్ కొనకళ్ల విద్యాధరరావు తెలిపారు ఆ పేరు పై గుర్తుతెలియని వ్యక్తులు షెడ్డుకు నల్లరుంగు పోశారని చెప్పారు. . నల్ల రంగు పులమటాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు . ఈ పని చేసిన వారిపై పోలీసులు కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు . కృష్ణ నది తీరాన పిండ ప్రధానాలు చేసే ఘాట్ లో వెల్లంపల్లి ఫౌండేషన్ ద్వారా ఏర్పాటు చేసిన షెడ్ పై ఉన్న బోర్డు పై నల్ల రంగు పూలమటం ను కృష్ణ నదీ పురోహిత సంఘం సభ్యులు ఖండించారు . ఈ సందర్భంగా కృష్ణానది పురోహిత సంఘం అధ్యక్షులు శ్రీనివాస్ మాట్లాడుతూ ఒకప్పుడు దుర్గ ఘాట్ పిండ ప్రదానాలు చేసేవాళ్లమని . ఘాట్ లో పిండ ప్రధానాలు చేసే సమయంలో ఎండ వాన లకు తీవ్ర ఇబ్బందులు పడే వాళ్ళమని చెప్పారు . ఆ ఇబ్బందులు అప్పటి శాసన సభ్యులు వెల్లంపల్లి శ్రీనివాస్ దృష్టి కి తీసుకుని వెళ్ళగా వెంటనే స్పందించిన ఆయన తమ సమస్యల కు శాశ్వత పరిష్కారం చూపుతూ వెల్లంపల్లి ఫౌండేషన్ ద్వారా శాశ్వత షెడ్ ను ఏర్పాటు చేశారని చెప్పారు . రాజకీయ పార్టీ లతో తమకు ఎటువంటి సంబంధం లేదని . సేవా కార్యక్రమాల పై ఇలాంటి ఘటలకు పాల్పడటం సరైనది కాదని వెల్లడించారు. అనంతరం వెల్లంపల్లి ఫౌండేషన్ డైరెక్టర్ కొనకళ్ల విద్యాధరరావు మాట్లాడుతూ కృష్ణా నది తీరాన పిండ ప్రధానాలు చేసేందుకు గతంలో వెల్లంపల్లి ఫౌండేషన్ ద్వారా కృష్ణ నది తీరాన ఒక షెడ్ ఏర్పాటు చేయటం జరిగిందనీ చెప్పారు . ఇవే కాక ఫౌండేషన్ ద్వారా రాజకీయాలకు , కుల మతాలకు అతీతంగా అనేక సేవా కార్యక్రమాలు చేసినట్లు గుర్తు చేశారు . తల్లిదండ్రులకు కర్మ కాండలు చేసేందుకు దేశ వ్యాప్తం గా హిందువులు కృష్ణ నది తీరానికి చేరుకుంటారనీ అలాంటి ప్రదేశం లో షెడ్ నిర్మాణం చేశామని తెలిపారు. ఎవరెన్ని ఆకృత్యాలు చేసిన తాము నిర్వహించే సేవా కార్యక్రమాలు ఆగవనీ స్పష్టం చేశారు .ఇలాంటి విషయాన్ని ప్రజలు కూడా తీవ్రంగా ఖండించాలనీ కోరారు . ఈ పని చేసిన వారిపై పోలీసులు తగిన చర్యలు తీసుకోవాలనీ డిమాండ్ చేశారు .సేవా సంస్థల మీద తిరుగుబాటు ను ఖండిస్తున్నట్లు స్పష్టం చేశారు. ఈఘటన పై విజయవాడ వన్ టౌన్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేస్తామని చెప్పారు.

జగన్ మళ్లీ విజయం సాధిస్తారు : పోతిన



విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): జగన్ కచ్చితంగా మళ్లీ జనం ఆశీస్సులతో విజయం సాధిస్తారని వైసీపీ నేత పోతిన మహేష్ గురువారం ఒక ప్రకనటలో తెలిపారు. కూటమి విజయం సాధించిన చంద్రబాబు, పవన్‌కళ్యాణ్, పురంధరేశ్వరి శుభాకాంక్షలు తెలియజేశారు. జనం కోసం జగన్, జగన్ కోసం జనం కచ్చితంగా మళ్లీ సీఎం అవుతారని చెప్పారు. కేవలం 10లక్షల ఓట్ల తేడాతో వైసీపీ 88 స్థానాల్లో కోల్పోయిందన్నారు. 10లక్షల ఓట్లు వచ్చి ఉంటే వైసీపీ 100 సీట్లతో మరోకసారి ముఖ్యమంత్రిగా జగన్మోహన్‌రెడ్డి ప్రమాణస్వీకారం చేసేవారన్నారు. వైసీపీకి 5వేల ఓట్ల తేడాతో 19 సీట్లు, 10వేల ఓట్ల తేడాతో 28 సీట్లు 15వేల ఓట్లతో 41 స్థానాల్లో 10లక్షల ఓట్ల తేడాతో 88 స్థానాల్లో ఓటమి చెందారన్నారు. ఈ 88 స్థానాలకి వచ్చిన 11 స్థానాల్లో కలుపుకుంటే 99 నుంచి 100 స్థానాలతో మరొకసారి అధికారంలోకి వచ్చేదన్నారు. జగన్ పై కూటమి చేస్తున్న విషప్రచారంలో వాస్తవం లేదని, 90 వేల పైచిలుకు మెజార్టీ వచ్చిన స్థానాలు కేవలం 3 మాత్రమే అన్నారు. 50 వేల నుంచి 80 వేల లోపు వచ్చిన మెజార్టీలు 27 స్థానాలని చెప్పారు. వైసీపీ అధికారం కోల్పోవడానికి ప్రధానంగా ఎన్నికల ఇంజనీరింగ్ చేయకపోవడం, నాయకుల మధ్య సమన్వయం లేకపోవడం అన్నారు. కూటమి శాశ్వతము కాదని, అవసరాలకు బట్టి ప్రాధాన్యతలను బట్టి కూటమిలు ఏర్పాడతాయన్నారు. 2014 కలిసి పోటీ చేశారు. 2019లో వీడిపోయి 2014లో కలిశారని 2029 కలిసి ఉంటారని గ్యారంటీ లేదన్నారు. కూటమి పాలన ప్రజారంజకంగా ఉంటుందా లేక పెట్టుబడిదారులకు మాత్రమే అనుకూలంగా ఉంటుందా అనే విషయం అతి త్వరలోనే ప్రజలకు తెలుస్తుందన్నారు. ప్రతీకార దాడులు గెలిచి 24 గంటలు కాకముందే ప్రతీకార దాడులు చేస్తున్నారని, శాంతి భద్రతల సమస్యలు సృష్టిస్తున్నారని తెలిపారు. ఇంకా రాబోయే రోజుల్లో ఎన్ని అరాచకాలు చూడాల్సి వస్తుందో అన్నారు. జగన్ పేద, సామాన్య ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపరుస్తున్నందుకే వారి పై కూటమి విషప్రచారం చేసింది. ఆ ఉచ్చులో ప్రజలు పడ్డారేమో అనిపిస్తుందన్నారు. అభివృద్ధి అంటే అకాశాన్ని అంటే బిల్డింగులు, రియల్ ఎస్టేట్ వ్యాపారం కాదన్న వాస్తవం ప్రజలకు అతి తొందర్లోనే తెలుస్తుందన్నారు. జగన్ ప్రవేశపెట్టిన సచివాలయాలు, రైతు భరోసా కేంద్రాలు, అమ్మబడి, ఇంగ్లీష్ మీడియం, వాలంటరీ వ్యవస్థ, సెంటు భూమి, అమరావతిలో ఇళ్ల పట్టాలు కూటమి కొనసాగిస్తుందో రద్దు చేస్తుందో వేచి చూడాలన్నారు.

బహిరంగ ప్రకటన

నా పేరు చింతలచెరువు రమణారెడ్డి, తండ్రి కొండారెడ్డి, అడ్రస్సు: నేతాజీ స్కూల్ రోడ్డు, భవానీపురం, విజయవాడ-12లో నివాసం ఉంటున్న నేను యావన్మందికి తెలియజేయునది ఏమనగా... ఇబ్రహీంపట్నం సబ్‌రిజిస్ట్రార్ ఆఫీస్ కార్యాలయంలో రిజిస్టర్ కాబడిన నా తాలూకు ఆస్తికి సంబంధించిన లింకు డాక్యుమెంట్ నెం. 1298/1997 ఒరిజినల్ డాక్యుమెంటు మరియు ఇతర పేపర్లు కవరులో పెట్టుకొని భవానీపురం నుంచి గొల్లపూడి వైపు బండిపై వెళుతుండగా మార్గమధ్యంలో కవరు ఎక్కడో జారిపడిపోయింది. సదరు డాక్యుమెంట్లు ఎవరికైనా దొరికిన యెడల కింది అడ్రస్‌కి తిరిగి ఇవ్వవలసిందిగా కోరడమైనది. పై డాక్యుమెంట్లు ఎవరైనా ఉద్దేశపూర్వకంగా దుర్వినియోగపరచిన యెడల వారిపై చట్టపరంగా చర్యలు తీసుకొనబడును. మరియు వారు చేయు క్లెయిములు చెల్లనేరవని ఈ బహిరంగ ప్రకటన ద్వారా తెలియజేయడమైనది.

బైపూడి నాగేశ్వరరావు, అడ్వకేట్,
29-37-149, ఏలూరు రోడ్డు, విజయవాడ-2. ✆ 9440264121

బహిరంగ ప్రకటన

నా పేరు చింతలచెరువు శ్రీనివాసరెడ్డి, తండ్రి కొండారెడ్డి, అడ్రస్సు: కోతమిషను రోడ్డు, కృష్ణలంక, విజయవాడ-13లో నివాసం ఉంటున్న నేను యావన్మందికి తెలియజేయునది ఏమనగా... ఇబ్రహీంపట్నం సబ్‌రిజిస్ట్రార్ ఆఫీస్ కార్యాలయంలో రిజిస్టర్ కాబడిన నా తాలూకు ఆస్తికి సంబంధించిన లింకు డాక్యుమెంట్ నెం. 1299/1997 ఒరిజినల్ డాక్యుమెంటు మరియు ఇతర పేపర్లు కవరులో పెట్టుకొని మా ఇంటి నుంచి భవానీపురం వైపు బండిపై వెళుతుండగా మార్గమధ్యంలో కవరు ఎక్కడో జారిపడిపోయింది. సదరు డాక్యుమెంట్లు ఎవరికైనా దొరికిన యెడల కింది అడ్రస్‌కి తిరిగి ఇవ్వవలసిందిగా కోరడమైనది. పై డాక్యుమెంట్లు ఎవరైనా ఉద్దేశపూర్వకంగా దుర్వినియోగపరచిన యెడల వారిపై చట్టపరంగా చర్యలు తీసుకొనబడును. మరియు వారు చేయు క్లెయిములు చెల్లనేరవని ఈ బహిరంగ ప్రకటన ద్వారా తెలియజేయడమైనది.

బైపూడి నాగేశ్వరరావు, అడ్వకేట్.
29-37-149, ఏలూరు రోడ్డు, విజయవాడ-2. ✆ 9440264121

CHANGE OF NAME

I, DIVYA M (Old Name) W/o. PASAM ANJANEYULU, resident of D.No.21-10/8-15B, 2nd Line, Srinagar Colony, Satyanarayana puram, Vijayawada-520 011, NTR District, A.P. I have changed my name as PASAM LAKSHMI DIVYA (New Name), W/o. PASAM ANJANEYULU, hereafter my name is known as PASAM LAKSHMI DIVYA (New Name) W/o. PASAM ANJANEYULU.

In The Court of The V Addl Junior Civil Judge at Vijayawada
OS No. 1255/2022

Between :
Dasari Satyavathi ... Plaintiff
And
K.V.N Ganesh ... Defendant
To :
K.V.N Ganesh, S/o K.V.V Satyanarayana, D.No. 21-18-48, Nethaji Road Near Pappula Mill, Madhura Nagar, Railway Gate, Vijayawada- 520 011.
Please take Notice that the matter is Posted to **3-7-2024** for your appearance. The Plaintiff has filed the Suit for recovery of amount due under pronote. If you not attended the Hon'ble Court at **10.30 A.M. on 3-7-2024,** otherwise the matter will be decided exparte.

N.Srinivasa Rao
Advicate for Plaintiff
Cell : 9490 291 765
Vijayawada
29-5-2024

In The Court of The V Addl Junior Civil Judge at Vijayawada
OS No. 1298/2022

Between :
Alavala Subba Rao ... Plaintiff
And
Kanaparthy Adinarayana ... Defendant
To :
Kanaparthy Adinarayana, S/o Konda Guravaiah, D.No. 9-66, Near Ramalayam, 3rd line, Rajiv Nagar, Vijayawada- 520 015.
Please take Notice that the matter is Posted to **1-7-2024** for your appearance. The Plaintiff has filed the Suit for recovery of amount due under pronote. If you not appear before the Hon'ble Court at **10.30 A.M. on 1-7-2024,** other wise the matter will be decided exparte.

N.Srinivasa Rao
Advicate for Plaintiff
Cell : 9490 291 765
Vijayawada
29-5-2024

నీట్‌లో కేబీఎన్ షైన్ విద్యార్థుల ప్రతిభ

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): కాకరపర్తి భావనారాయణ కళాశాల షైన్ విభాగం విద్యార్థులు ఇటీవల ప్రకటించిన నీట్ పరీక్షలో అద్భుతమైన ప్రతిభను చూపారని ఆ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వీ నారాయణరావు తెలిపారు. నీట్ ఫలితాల్లో తమ విద్యార్థులు ఐదుగురుకు మెడికల్ సీట్లు సాధించే ర్యాంకులను పొందారని పేర్కొన్నారు. 97.6 శాతంతో శివాన్ష్‌షా ఎంబీబీఎస్ సీటుకు, 493 మార్కులతో జీ భారతి. 440 మార్కులతో ఈ వెంకటేశ్వరరావులు బీడీఎస్ సీట్లను సాధించే అవకాశముందని పేర్కొన్నారు. అదేవిధంగా షేక్ ఆస్మా, ఎం సాయిస్రవంతిలు బీఏఎంఎస్‌లు సీట్లు సాధించే అవకాశముందని పేర్కొన్నారు. చాలా తక్కువ మంది విద్యార్థులతో తమ కళాశాల అద్భుతమైన మార్కులను తమ విద్యార్థులు సాధించారని తెలిపారు. మంచి మార్కులు సాధించిన విద్యార్థులను కళాశాల కార్యదర్శి తూనికుంట్ల శ్రీనివాసు అభినందించినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టీ నరేంద్రకుమార్, మోహన్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

స్మార్ట్ మానిటర్ 2024 శ్రేణిని ఆవిష్కరించిన శామ్‌సంగ్ ఇండియా

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): భారతదేశపు అతిపెద్ద ఎలక్ట్రానిక్స్ బ్రాండ్ శామ్‌సంగ్, తన 2024 శ్రేణి ఒడిస్సీ ఓఎల్ఈడీ గేమింగ్ మానిటర్, స్మార్ట్ మానిటర్లు, వ్యూఫినిటీ మానిటర్‌లను తదుపరి స్థాయి అనుభవాలు, కొత్త ఏఐ సామర్థ్యాలను అన్‌లాక్ చేసే ఫీచర్లతో ఆవిష్కరించింది. ఒడిస్సీ ఓఎల్ఈడీ జీ6, స్మార్ట్ మానిటర్ శ్రేణి మెరుగైన వినోద ఫీచర్లతో మరింత సంతోషాన్ని అందిస్తాయి. ఏఐ, వ్యూఫినిటీ శ్రేణి ద్వారా ఆధారితమైన స్మార్ట్ మానిటర్ ఎం8 పూర్తి వర్క్‌స్టేషన్‌ను సృష్టించగల కనెక్టివిటీని పెంచుతుంది.

2023-24 ఒలింపియాడ్ పరీక్షల్లో విజయవాడ విద్యార్థులకు అంతర్జాతీయ ర్యాంకులు

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): 2023-24 సంవత్సరానికి గాను ఎస్ఓఎఫ్ ఒలింపియాడ్ పరీక్షలో విజయవాడకు చెందిన ముగ్గురు విద్యార్థులు టాప్ ర్యాంకులు సాధించారు. కెన్నెడీ హైస్కూల్ నుండి 2వ తరగతికి చెందిన నస్రీన్ షేక్, దేవర్ష ఎ, అయాన్ ఖాన్ పటాన్ ఇంటర్నేషనల్ మ్యాథమెటిక్స్ ఒలింపియాడ్‌లో రెండవ ర్యాంక్ సాధించి రజత పతకం, మెరిట్ సర్టిఫికేట్ సంపాదించారు. ఈ సంవత్సరం ఎస్ఓఎఫ్ ఒలింపియాడ్‌లో విజయవాడ నుండి 17,761 మంది విద్యార్థులతో సహా 70 దేశాలలో సుమారు మిలియన్ల మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఎన్. సెయింట్ మాథ్యూస్ పబ్లిక్ స్కూల్, వికాస్ టెక్నో స్కూల్ సహా విజయవాడకు చెందిన ప్రముఖ పాఠశాలలు పాల్గొన్నాయి.

ఇండియన్ ఆయిల్ తో సన్ మొబిలిటీ చారిత్రాత్మక డీల్

విశాలాంధ్ర-విజయవాడ లబ్బీపేట: సన్ మొబిలిటీ, ఇండియన్ ఆయిల్ తో దీని ప్రణాళికా బద్ధమైన జాయింట్ వెంచర్ ని ప్రకటించిందనీ సంస్థ ప్రతినిధులు ఒక ప్రకటనలో తెలిపారు. 2030 నాటికి అతిపెద్ద బ్యాటరీ స్వాపింగ్ మౌలిక సదుపాయాల నెట్‌వర్క్‌లలో ఒకదానిని స్థాపించడానికి, అమలు చేయడానికి విభిన్నమైన, సమీకృత శక్తి మేజర్ ని అందించనుందన్నారు. ఈ జాయింట్ వెంచర్ వచ్చే 3 సంవత్సరాలలో 40 పూగా నగరాల్లో 10,000 కన్నా ఎక్కువ బ్యాటరీ స్వాపింగ్ స్టేషన్ లకు పెంచబడుతుందన్నారు. అంతరాయం లేని ఎలెక్ట్రిక్ మొబిలిటీ ని 2 డబ్ల్యూ, 3 డబ్ల్యూ మరియు చిన్న 4 డబ్ల్యూ వాహనాలకు అందిస్తుందన్నారు. దీనికి సౌకర్యవంతమైన "బ్యాటరీ యాజ్ ఎ సర్వీస్"(బి ఏ ఏ ఎస్) మొబిలిటీ పరిష్కారాన్ని అందిస్తుందన్నారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా మేము కలిసి భారతదేశంలో మొబిలిటీ ని మార్చడలో మరియు ప్రపంచం అనుసరించడానికి ఒక బెంచ్‌మార్క్‌ని సృష్టించడాన్ని లక్ష్యంగా పెట్టుకున్నామని ప్రకటించడం నాకు చాలా గర్వంగా ఉందన్నారనీ సన్ మొబిలిటీ యొక్క సహ స్థాపకుడు మరియు చైర్మన్ చేతన్ మైని అన్నారు.

9న జీ తెలుగులో డ్రామా జూనియర్స్ సీజన్ 7

విశాలాంధ్ర-విజయవాడ లబ్బీపేట : అత్యంత ప్రేక్షకాదరణ పొందిన జీ తెలుగు డ్రామా జూనియర్స్ కొత్త సీజన్ ప్రారంభం కానుందనీ సంస్థ ప్రతినిధులు ఒక ప్రకటనలో తెలిపారు. విజయవంతంగా 6 సీజన్లు పూర్తిచేసుకున్న జీ తెలుగు డ్రామా జూనియర్స్ 7వ సీజన్ ఈ నెల 9న, సాం॥ 6:00 గంటలకు! ప్రతి ఆదివారం రాత్రి 9:00 గంటలకు సారమవుతుందన్నారు. భావోద్వేగం నిండిన కథతో ప్రేక్షకుల హృదయాలను తాకే కథతో రూపొందుతున్న సరికొత్త సీరియల్ మేఘసందేశం ఈ నెల 10 నుంచి సోమవారం నుంచి శనివారం వరకు ప్రతిరోజు రాత్రి 7:30 గంటలకు!! ప్రసారం కానున్నదన్నారు. కొన్నేళ్లుగా అందరి హృదయాలను గెలుచుకున్న పాపులర్ కిడ్స్ రియాలిటీ షో ఏడో సీజన్ కోసం తెలుగు బుల్లితెరపైకి రీఎంట్రీ ఇస్తోందన్నారు. డ్రామా జూనియర్స్ సీజన్ 7కు కూడా సీనియర్ నటి జయప్రద జడ్జిగా కొనసాగనున్నారన్నారు. టాలీవుడ్ కమెడియన్, దర్శకుడు బలగం వేణు, అందాల నటి పూర్ణ కూడా న్యాయనిర్ణేతలుగా వ్యవహరించి పిల్లల్లోని ప్రతిభను గుర్తించి ప్రోత్సహించనున్నారన్నారు. చిన్న పిల్లలను కళాకారులుగా ఎదగడానికి, ప్రేక్షకులను అలరించడానికి జీ తెలుగు అద్భుత అవకాశాన్ని అందిస్తోందన్నారు.ఇక ఈ సీజన్ కి ప్రముఖ నటుడు, నిర్మాత శ్రీరామ్ వెంకట్ వ్యాఖ్యాతగా, పడమటి సంధ్యారాగం సీరియల్ అధ్య, రామలక్ష్మి మెంటర్స్‌గా వ్యవహరిస్తున్నారు.

షేడ్ నెట్ నర్సరీ పై అవగాహన

విశాలాంధ్ర-నందిగామ: నందిగామ మండల అడివిరావలపాడు రావులపాడు గ్రామంలో వారం షేడ్ నెట్ నర్సరీ సదస్సు జరిగినది. ఈ సదస్సులో నర్సరీ యజమానులకు తెలియపరిచిన విషయాలు:1.నారు పెంచే ప్రతి నర్సరీ చుట్టూ ఇన్సెక్ట్ నెట్టు ఉండాలి 2. ఇన్సెక్ట్ నెట్ కి ఎటువంటి చిల్లులు లేకుండా ఉండాలి.3. డబుల్ డోర్ కి ఎటువంటి సందులు లేకుండా ఉండాలి.4. షేడ్ నెట్ కు మూడు అడుగుల విస్తీర్ణం వరకు ఎటువంటి కలుపు లేకుండా చూసుకోవాలి. 5. నర్సరీ కి సంబంధించిన ఏడు రిజిస్టర్లో పూర్తి వివరాలు నమోదు చేయాలి.6. నర్సరీ లైసెన్సు పొందిన ప్రింట్ నెంబర్ ప్రకారము కొనుగోలుదారు కు బిల్లులు అందజేయాలి.7.నర్సరీ లోపల పసుపు రంగు జిగురు అట్టలు పెట్టాలి.8.నాణ్యమైన విత్తనాలు కొనుగోలు చేసి సరైన యాజమాన్య పద్ధతులు పాటించి నాణ్యమైన నారుని రైతులకు అందజేయాలని ఉద్యాన అధికారి నీలిమ తెలిపారు.

చంద్రబాబు ప్రమాణ స్వీకారానికి ఏర్పాట్లు

విశాలాంధ్ర-తుళ్లూరు : రాజధాని ప్రాంతమైన అమ రావతిలో నారా చంద్ర బాబు ప్రమాణ స్వీకారానికి ఏర్పాట్లు ప్రారంభమ య్యాయి. ఈ నెల 12న ప్రమాణ స్వీకారం జరగనున్న నేపథ్యంలో హైదరాబాద్‌కి చెందిన ఓ ఈవెంట్స్ కంపెనీ సుమారు 50 లారీల మెటీరియల్ రాజ ధాని ప్రాంతానికి చేరుకుంది. సినీ దర్శకుడు బోయపాటి శ్రీను ఆధ్వర్య ంలో స్టేజీ ఏర్పాట్లు జరగనున్నాయి. అధికారంలోకి వస్తే ప్రమాణ స్వీకారం అమరావతిలో చేస్తానని చంద్రబాబు చెప్పిన విషయం తెలిసిందే.

జాతకాలు నమ్మి మోసపోవద్దు

విశాలాంధ్ర-విజయవాడ (గాంధీనగర్) : మూఢనమ్మకాల నుండి ముఖ్యంగా జాతకాల,జ్యోతిష్యం అంటూ చెప్పే వారి మాటలు నమి మోసపోవద్దు అని ఏపి హేతువాదుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు సంఘ రాష్ట్రఅధ్యక్షుడు నార్నె వెంకటసుబ్బయ్య ప్రజలకు సూచించారు.గురువారం గాంధీనగర్‌లోని ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ జ్యోతిష్కులు మొన్న జరిగిన ఎన్నికల్లో ఎవరు అధికారంలోకి వస్తున్నారో స్పష్టంగా చెప్పిన వారికి సన్మానం చేస్తామని తాము ప్రకటించామని అందులో వారు సరియైన సమాధానం చెప్పలేక బొక్కాబోర్లాపడ్డరని ఎద్దేవ చేశారు.జ్యోతిష్యం పేరుతో జాతకాలపేరుతొ కొంతమంది ప్రజలను ఏ విధంగామోసం చేస్తుంది ప్రయోగాత్మకంగా ఋజువు చేసి నిరూపించారు.తాము చేసిన సవాల్‌కు ఒకే ఒక్క సీల్డ్ కవరు వచ్చింది,ఇద్దరు మెసేజ్ పెట్టారన్నారు. మెసేజ్ పెట్టినవారు. ఎలక్షన్ కమిషన్ ప్రకటించిన వాస్తవ ఫలితాలతో జ్యోతిష్కుల పలితాలు ఒక్కటికుడా సరిపోలేదు.

జ్యోతిష్కుల పలితాలు అబద్ధం అని తేలిపోయిందన్నారు . హైదరాబాదు నుండి పంపిన మెసేజి లో కౌంటింగ్ లోపు చంద్రబాబు అస్పత్రి పాలవ్వటంగాని, చనిపోవటంగాని జరుగుతుందని తెలిపారు ఏమీ కాలేదు గదా అని ప్రశ్నించారు. జ్యోతిష్యం ఎంత మోసమో,అబద్ధమో తెలిసిపోయింది. ఇలాంటివాళ్లను వదలకూడదు. ప్రజలను భయపెట్టే వీళ్లను జైల్లలోపెట్టాలన్నారు.ప్రపంచములోనే జ్యోతిష్యము నిజమని ఇంతవరకు ఋజువుకాలేదన్నారు.జ్యోతిష్యం చెప్తాము మీ జాతకాలు చెపుతాము అంటు నిత్యం టీవిలలోను, పత్రికలలోను వచ్చే వాళ్ళను నమ్మి మోసపోవద్దని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. అంతే కాకుండా కర్ణాటక,మహారాష్ట్రాలలో మూఢనమ్మకాల నిర్మూలన చట్టం మన రాష్ట్రంలో తీసుకువచ్చి ఇటువంటి వారి నుండి ప్రజలను రక్షించాలని కోరారు.ఈ కార్యక్రమంలో న్యాయవాది సుంకర రాజేంద్రప్రసాద్, హేతువాదసంఘ నాయకులు కాలేషా బేగ్,పేరయ్య, తోటకూర వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

జగన్‌కు 11 సీబీఐ కేసులు, ఎమ్మెల్యేలు 11 మందే...

- టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి ఎమ్. ఎస్. బేగ్

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): జగన్మోహన్‌రెడ్డికి 11 సీబీఐ కేసులు, 11 ఎమ్మెల్యేలు మిగిలారని టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి ఎమ్.ఎస్.బేగ్ అన్నారు. గురువారం విజయవాడ వించిపేటలోని ఆయన కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మైనార్టీలకు తాము ఎదో మేలు చేశామని చెప్పి విర్రవీగిన జగన్మోహన్ రెడ్డికి మైనార్టీలు గట్టిగా బుద్ధి చెప్పారని అన్నారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మైనారిటీలకు ఇచ్చినటువంటి ఏడు నియోజకవర్గాలకు గాను ఏడు నియోజకవర్గ మైనార్టీలను ప్రజలు ఓడించారని తెలుగుదేశం పార్టీ మీద ఉన్న అభిమానంతో మైనార్టీలకు తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం ఇచ్చిన మూడు సీట్లలో కూడా గెలుపొందారని అన్నారు. జగన్మోహన్ రెడ్డి ఏడు సీట్లు ఇచ్చామని గొప్పలు చెప్పుకున్నాడు కనీసం ఒక్క సీట్లో కూడా మైనార్టీని గెలిపించలేకపోయాడని అన్నారు తమ తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం ఇచ్చినటువంటి మూడు సీట్లలో కూడా విజయభేరి మోగించిన అభ్యర్థులకు వారిని గెలిపించిన ప్రజలకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని అన్నారు ఐదేళ్లలో ప్రతి రంగం, ప్రతి వ్యవస్థ, నాశనం చేసాడు అని దీనిపైన జనం తిరగబడ్డారని, దేశ విదేశాల నుంచి వచ్చి ఓటర్లు ఓటు వేశారని వేలకు వేల మెజారిటీలు వచ్చాయని కూటమికి 55 శాతానికి పైగా ఓట్లు వచ్చాయని తెలిపారు. అయితే ఓటు వేసి ఊరుకోవడం కాదని, ప్రజలు నిత్యం మా తప్పులు చెబుతూ మమ్మల్ని మా ప్రభుత్వం నీ నడిపించాలని చెప్పారు. వైసిపి ఐదేళ్ల పాలనలో రెండు జిల్లాల ప్రజలు విసిగిత్తి పోయారు ముఖ్యంగా మంత్రులుగా చేసిన కొడాలి నాని , వెల్లంపల్లి శ్రీనివాసరావు, జోగి రమేష్ వంటి వారు అభివృద్ధిని గాలికి వదిలేసి ప్రతిపక్షం నేతలను తిట్టే పనులలో నిమగ్నమవ్వడం అనేది దాని చూసి ప్రజలు విసుగెత్తిపోయారని అన్నారు. రాష్ట్రం మొత్తం అభివృద్ధి సంగతి దేవుడెరుగు ఎక్కడికక్కడ దోపిడీ విధ్వంశాలు, కక్ష సాధింపు రాజకీయాలతో ప్రజలను భయభ్రాంతులకు గురి చేశారని తెలిపారు. వారు చేసిన ఆగడాలతో విసుగెత్తిన ప్రజలు వారి ఓటుతో సరైన బుద్ధి చెప్పారని చెప్పారు. ఎన్నడూ లేని విధంగా మెజార్టీలు రావడం గొప్ప విషయం అన్నారు. పశ్చిమ నియోజకవర్గంలో సుచనా చౌదరీని కులమతాలకు అతీతంగా కనివిని ఎరగని మెజార్టీతో, అలాగే పార్లమెంట్ సభ్యులు కేశినేని శివనాథ్(చిన్ని)ని 2.87లక్షల మెజార్టీతో గెలిపించిన ప్రజలకు ధన్యవాదాలు తెలియజేశారు.ఈ సమావేశంలో టీడీపీ నాయకులు సారిపల్లి రాధకృష్ణ, బెవర సాయి సుధాకర్, పైలా సతీష్, సందక సురేష్, అబ్దుల్ సత్తార్, మోరబోయిన రాంబాబు, భోగపల్లి నాగబాబు, దేవరకొండ చక్రవర్తి, తమ్మిన శేఖర్, మక్కెన భాస్కర్ తదతరులు పాల్గొన్నారు.

చంద్రబాబుపై ఉన్న నమ్మకంతోనే ముస్లింలు కూటమికి ఓటు వేశారు

- ఎంహెచ్‌పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు షేక్.ఖాజావలి

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : టీడీపీ, బీజేపీతో పొత్తు పెట్టుకున్న ప్పటికీ ఈ రాష్ట్రంలోని ముస్లీంలు చంద్రబాబుపై ఉన్న నమ్మకంతోనే అత్యధిక సంఖ్యలో ముస్లీంలు కూటమికి ఓటు వేశారని ముస్లీం హక్కుల పోరాట సమితి (ఎంహెచ్ పీఎస్) రాష్ట్ర అధ్యక్షులు షేక్.ఖాజావలి పేర్కొన్నారు. ఈ మేరకు గురువారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. 2019 నుంచి 2024 వరకు వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం మైనార్టీలకు వ్యతిరేకంగా చేస్తున్న కార్య క్రమాలకు వ్యతిరేకంగా అనేక మైనార్టీ సంఘాలు ముఖ్యంగా ఎంహెచ్‌పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు ఫారుక్ షిబ్లి తనపై రాష్ట్ర ప్రభుత్వం అనేక కేసులు పెట్టినప్పటికీ వాటికి లెక్క చేయకుండా రాష్ట్ర వ్యాప్తంగా పర్యటించి ముస్లింలను చైతన్య వంతులు చేయడానికి కృషి చేసినట్లు తెలిపారు. రాయలసీమలో ముస్లీంలు టీడీపీకి మద్దతు ఇవ్వడంలో షిబ్లీ పాత్ర గణనీయంగా ఉందని, అదేవిధంగా ఎన్నికల సమయంలో గుంటూరు నగరం లో రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న మైనార్టీ సంఘాల నాయకులను ఆహ్వానించి రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించి టీడీపీకి పని చేసే విధంగా కృషి చేశారన్నారు. చంద్రబాబు తన మంత్రివర్గంలో ముస్లింలకు సముచిత స్థానం కల్పించడంతో పాటు శాసన మండలిలో, రాజ్యసభలో కూడా తగిన ప్రాతినిధ్యం కల్పించాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో ఎంహెచ్‌పీఎస్ నాయకులు షేక్ కుదిరి, ఎస్ఎం భాష, షేక్ షాకీర్, షేక్ యాసిన్ పాల్గొన్నారు.

లోకేష్ చరిత్ర సృష్టించారు

విశాలాంధ్ర-మంగళగిరి : మంగళగిరి నియోజకవర్గంలో నారా లోకేష్ 91,447 ఓట్ల మెజార్టీతో సరికొత్త చరిత్రను సృష్టించారని టీడీపీ, బీజేపీ, జనసేన నేతలు అన్నారు. గురువారం టీడీపీ కార్యాలయం ఎమ్మెస్సెస్ భవన్‌లో నియోజక వర్గానికి చెందిన మూడు పార్టీల నాయకులు మీడియా సమా వేశం నిర్వహించి సార్వత్రిక ఎన్నికల్లో అత్యధిక మెజార్టీతో నారా లోకేష్‌ను గెలిపించిన నియోజకవర్గ ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు సమిష్టి కృషితో ఇంత ఘన విజ యాన్ని సాధించామన్నారు. ఈ సందర్భంగా నియోజకవర్గ సమన్వయకర్త నందం అబద్దయ్య మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికల్లో ప్రజలు ఇచ్చిన తీర్పు చరిత్రనే తిరగరాసిందన్నారు. ఇది ప్రజా విజయమన్నారు. ఎన్డీయేతోనే అభివృద్ధి, సంక్షేమం సాధ్యమని గుర్తించి ప్రజలు ఓట్లు వేశారని, వారి నమ్మకాన్ని నిలబెడతామన్నారు. రాష్ట్ర చరిత్రలో టీడీపీ-జనసేన-బీజేపీ కూటమి 164 సీట్లలో అఖండ విజయం సాధించడం ఒక రికార్డు అని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధికార ప్రతినిధి తమ్మిశెట్టి జానకీదేవి, గుంటూరు పార్లమెంటరీ ప్రధాన కార్యదర్శి పోతినేని శ్రీనివాసరావు, బీజేపీ నియోజకవర్గ కన్వీనర్ పంచుమర్తి ప్రసాద్ (చిన్న), మంగళగిరి పట్టణ టీడీపీ అధ్యక్షులు దామర్ల రాజు, మంగళగిరి పట్టణ ఉపాధ్యక్షులు గోవాడ దుర్గారావు, పట్టణ ప్రధాన కార్యదర్శి షేక్ రియాజ్ తదితరులు పాల్గొన్నారు.

భూ పోరాట యోధుడు చండ్ర రాజేశ్వరరావు

విశాలాంధ్ర-మంగళగిరి : భారత స్వతంత్ర సమరయోధుడు, సౌమ్య వాది, తెలంగాణ సాయుధ పోరాట నాయకుడు, భారత కమ్యూనిస్టు పార్టీ అగ్ర నాయకులు (సీపీఐ) అమరజీవి కామ్రేడ్ చండ్ర రాజేశ్వరరావు 110 జయంతి కార్యక్రమాన్ని మంగళగిరి సీపీఐ పార్టీ కార్యాలయంలో గురు వారం ఘనంగా నిర్వహించారు. మంగళగిరి నగరంలోని సీపీఐ పార్టీ కార్యాలయంలో ముందుగా అమరజీవి కామ్రేడ్ చండ్ర రాజేశ్వరరావు చిత్రపటానికి సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి చిన్ని తిరుపతయ్య పూల మాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం నగరంలోని శ్రీ లక్ష్మీనరసింహ స్వామి వారి దేవస్థానం ఎదురుగా ఉన్న చండ్ర రాజేశ్వరరావు విగ్రహానికి సీపీఐ నియోజకవర్గ సహాయ కార్యదర్శి యార్లగడ్డ వెంకటేశ్వరరావు, సీపీఐ పట్టణ సహాయ కార్యదర్శి నందం బ్రహ్మేశ్వం ˘రావు, మండల కార్యదర్శి జాలాది జాన్ బాబు, సీపీఐ నాయకులు చిన్ని సత్యనారా యణ, పంతగాని మరియదాసు, ఏఐఎస్ఎఫ్ పట్టణ అధ్యక్షుడు హానోక్ బాబులు పాల్గొన్నారు.

సీపీఐ నిర్మాణానికి కృషి చేసిన విశిష్ట వ్యక్తి చండ్ర

విశాలాంధ్ర-పొన్నూరు : స్వాతంత్ర ఉద్యమానికి జమీందారు వ్యతిరేక పోరాటా నికి నాయకత్వం అందించి కమ్యూనిస్టు పార్టీ నిర్మాణానికి తన సాయి శక్తుల కృషి చేసిన విశిష్ట వ్యక్తి కామ్రేడ్ చండ్ర రాజేశ్వరరావు అని ఆంధ్రప్రదేశ్ ప్రజా నాట్యమండలి గుంటూరు జిల్లా కార్యదర్శి ఆరేటి రామారావు అన్నారు. కామ్రేడ్ చండ్ర రాజేశ్వరరావు 110వ జయంతి సందర్భంగా సీపీఐ కార్యాలయం వద్ద రాజేశ్వరరావు జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రజానాట్య మండలి పొన్నూరు నియోజకవర్గ అధ్యక్షులు జంపని గోవిందరాజు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆరేటి మాట్లాడుతూ చల్లపల్లి రాజా భూములు భూ పోరాటం ద్వారా పేదలకు పెంచిన ఘనత రాజేశ్వరరావుకు దక్కుతుంద న్నారు. నిజాం నవాబు నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా తెలంగాణ రైతాంగ పోరాటానికి నాయకత్వం వహించి 10వేల ఎకరాలు పేదలకు పంపిణీ చేసిన ఘనత రాజేశ్వర రావుకి దక్కుతుందని అన్నారు. ప్రపంచంలో ఎవరికీ దక్కినటువంటి ఆర్డర్ ఆఫ్ లెనిన్ అవార్డు రాజేశ్వరరావు 1994వ సంవత్సరం ఆయనఆరోగ్యం బాగుండక ఆసుపత్రిలో చేరిన సందర్భములో మన దేశ ప్రధాని పీవీ నరసిహరావు హైదరాబాదులోని డాక్టర్లను రాజేశ్వరరావును బ్రతికించమని కోడిని సంఘటనలు రామారావు వివరించారు. రాజేశ్వరరావు ఆశయ సాధన నేటి యువత నడవ వలసిన అవసరం ఎంతైనా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నాయకులు గుంటూరు ఏడుకొండలు, తాడిశెట్టి పాండు రంగారావు, వెంకటేశ్వర్లు రంగారావు, గౌస్ సుభాని, దేవరకొండ శ్రీనివాస్ పాల్గొన్నారు.

హత్య కేసులో ఇద్దరి అరెస్టు

విశాలాంధ్ర-మేడికొండూరు : అక్రమ సంబంధ అనుమాన నెపం తో జరిగిన హత్య కేసులో ఇరువురి ముద్దాయిలను మేడికొండూరు పోలీ సులు గురువారం అరెస్ట్ చేసి రిమాండ్‌కు పంపారు. తుళ్లూరు డీఎస్పీ అశోక్ కుమార్ గౌడ్ తెలిపిన కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. గుంటూరు రూరల్ మండలం పెదపలకలూరు గ్రామానికి చెందిన తోట బాలకృష్ణ తన భార్యతో అక్రమ సంబంధం

వ్యవహారం నడుపుతున్నాడని తన నివాసానికి సమీపంగా నివాసం ఉండే షేక్ రషీద్ పై అనుమానం పెంచుకున్నాడు. ఎలాగైనా అతనిని అంతమొందించాలని పథకం పన్నాడు. అందులో భాగంగా మే 30 న పెదపలకలూరు నుండి కారుపై తోట బాలకృష్ణ పేరేచర్లకు వచ్చి, తిరుగు ప్రయాణమై వెళు తున్నాడు. పేరేచర్ల నుండి పలకలూరు వెళ్లే మార్గం మధ్యలో పేరేచర్ల పరిధిలోని పెట్రోల్ బంకు దగ్గరకు వచ్చే క్రమంలో ఎదురుగా ద్విచక్ర వాహనంపై షేక్ రషీద్ అతని స్నేహితుడు రసూలు ఇరువురు రావడానికి బాలకృష్ణ గమనించాడు. తన కారు వేగం పెంచి ఎదురుగా వస్తున్న ద్విచక్ర వాహనాన్ని బలంగా ఢీ కొట్టాడు. ఈ సంఘటనలో ద్విచక్ర వాహనం మీద ఉన్న రషీ దు, రసూలు ఇరువురు కింద పడిపోయారు. చిన్నప్పటికి తన కోపం చల్లారని బాలకృష్ణ కారు దిగి రసీదు పైన హత్యా యత్నం చేశాడు. ఈ కార్యక్రమంలో మేడికొండూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ డి జయరావు, సబ్ ఇన్స్పెక్టర్ వాసు, పలువురు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.